షాద్‌నగర్‌లోని గంజ్‌రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇబ్రహీంపట్నంలోని శేరిగూడలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, తదితరులు



చేవెళ్ల టౌన్: గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాద్‌నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కడ్తాల్: మండల కేంద్రంలో నిర్వహించిన గాంధీజీ జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, నాయకులు

గాంధీజీ ఆదర్శప్రాయుడు

గాంధీజీ విగ్రహ, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నేతలు

ఆయా నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాలు, పట్టణాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వేర్వేరుగా పాల్గొనగా, వివిధ సంఘాల నేతలు, అధికారులు గాంధీజీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ప్రపంచానికి శాంతి, అహింస మార్గాలు చూపించారని తెలిపారు. ప్రపంచ దేశాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

కొత్తూరు : ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ మధుసూదర్‌రెడ్డి

ఆమనగల్లులో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

చేవెళ్ల రూరల్ : దేవునిఎర్రవల్లి పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర పాల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి

ఆదిబట్ల మున్సిపాలిటీలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి తదితరులు

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో వెంకయ్య గౌడ్

పెద్దఅంబర్‌పేటలో..

షాబాద్: షాబాద్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మొయినాబాద్‌లోని సురంగల్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిబట్ల పరిధిలోని బొంగుళూరులో..

యాచారం మండలంల కుర్మిద్దలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తీరొక్క పూలను పేర్చి.. సంబురంగా ఆడి..

ఊరూరా అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

గ్రామాలు, పట్టణాల్లో మొదటి రోజు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. మహిళలు, యువతులు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆట ఆడుతూ పండుగను ఎంతో వైభవంగా జరుపుకొన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువు, కుంటల్లో ఘనంగా నిమజ్జనం చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తేతెలంగాణ

మొయినాబాద్‌లో బతుకమ్మతో యువతి

ఆమనగల్లులో..

ఆమనగల్లు సురసముద్రం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

ఇబ్రహీంపట్నంలో..

కడ్తాల్ మండల కేంద్రంలో..

యాచారం మండలం మేడిపల్లిలో..

షాబాద్‌లో..

యాచారం మండలం నక్కర్తలో..

మొయినాబాద్‌లో..

మంచాల మండలం జాపాలలో..

బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం

మంచాల, అక్టోబర్ 2: మంచాల గ్రామానికి చెందిన దూసరి బాలకృష్ణ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా, వ్యక్తిగత కారణాలతో చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ నాయకులతో కలిసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బాలకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గురునాథ్‌రెడ్డి, మహిపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 2: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాగోల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం ఆర్కేనగర్‌లో స్థానిక కౌన్సిలర్ మండల కోటేశ్వర్‌రావు, జైభీమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ముఖ్యుడు గంగారపు భిక్షపతి బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

బెల్టు షాపులను మూసివేయండి

షాద్‌నగర్, అక్టోబర్2: గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయించి ప్రజల అనారోగ్యాలకు కారకులవుతున్న బెల్టు షాపుల నిర్వాహకులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో మద్యం షాపులను మూసివేయకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. వీరి వెంట గ్రామస్తులు జంగయ్య, శ్రీనివాసులు, కుమార్, వెంకటేశ్, ప్రవీణ్, కృష్ణ, రమేశ్, జంగయ్య, నరేశ్, జంగయ్యలు ఉన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ఆమనగల్లు, అక్టోబర్ 2: వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.42వేల విలువగల మద్యం బాటిళ్లను బుధవారం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆమనగల్లు పట్టణ సమీపంలో ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రజినీకాంత్ ఉన్నారు.

పట్టుబడిన మందుబాటిళ్లను చూపుతున్న ఎస్ఐ వెంకటేశ్

అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఆమనగల్లు, అక్టోబర్ 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీజీ జయంతి, వర్ధంతిలకు అంత ప్రాధాన్యం ఇవ్వడంలేదని ఆయన మండిపడ్డారు. గాంధీ కలలు గన్న విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, కౌన్సిలర్ కమతం రాధమ్మ, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రఘు, సయ్యద్ ఖలీల్, సుభాశ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనూనాయక్, బాలస్వామి, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, సతీశ్, వెంకటేశ్, రమేశ్‌నాయక్, గణేశ్‌నాయక్, రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘన సన్మానం

ఆదిబట్ల, అక్టోబర్ 2: సమాజ మార్పులో గిరిజనులు తగు భూమిక పోషించాలని రాబోయే రోజుల్లో గిరిజన ఉపాధ్యాయులే యువతను మంచి మార్గంలో నడిపించాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్‌నాయక్ అన్నారు. బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పదోన్నతులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన గిరిజన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో టైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, వివిధ జిల్లా ట్రైబల్ టీచర్స్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని 13వ వార్డులో రూ.3.6 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

- చేవెళ్ల రూరల్, అక్టోబర్ 2

వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా అవగాహన కల్పించిన అధికారులు

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 2: వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, మేత తయారీతో ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ కంపోస్ట్‌యార్డులో నిర్వహించిన బ్లాక్ సోల్చర్ ప్లై లార్వా కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్నతో కలిసి పరిశీలించారు. వ్యర్థాలతో ఎరువు, మేతను ఎలా తయారు చేస్తారో సూపర్ ఎన్‌వీరో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యర్థాలతో సేంద్రియ ఎరువులతో పాటు కోళ్ల, చేపల పెంపకానికి ఉపయోగపడే మేత తయారు చేయడం ద్వారా రైతులకు, కోళ్ల, చేపల పెంపకందారులకు లాభం చేకూరుతుందన్నారు. అనంతరం ఎరువు, మేత తయారీకి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, శ్రీశైలం, సుధీర్, శేఖర్, ముబారక్‌ఖాన్, ఇబ్రహీం, ఖదీర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చివరి రోజు గాంధీ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీవాణి ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్మికులకు కార్యదర్శి శ్రీనివాస్ కాస్మోటిక్స్ కిట్స్, సురక్ష సేవా సంఘం ఏకరూప దుస్తులు అందించారు. కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపీశంకర్‌యాదవ్, కారోబర్ సురేంద్రపాల్, పంచాయతీ సిబ్బంది, మహిళా గ్రూపు సభ్యులు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై తీర్మానం..

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా ముగింపు గ్రామసభను గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామసభలో ఉపాధిహామీ పథకం పనులపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీడీవో సక్రీనాయక్, ఏపీవో తిరుపతాచారి హాజరై మాట్లాడారు. గ్రామంలో చేపట్టబోయే పనుల ప్రణాళిక తయారీపై చర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ విద్యార్థులకు ఎస్‌బీఐ ఉద్యోగి ప్రవీణ్ అంగన్‌వాడీ విద్యార్థులకు కుర్చీలు అందజేశారు. అలాగే, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఎస్సై శేఖర్ ప్రతి విద్యార్థికి ఒక జత షూ, సాక్సులు అందజేశారు.

కొత్తూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

కొత్తూరు : కొత్తూరును పచ్చదనం, స్వచ్ఛతలో తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొక్కలు నాటి నీరు పోశారు. అంతకుముందు కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు సోమ్లానాయక్, నర్సింహగౌడ్, నాయకులు దేవేందర్‌యాదవ్, యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.